# భారత్ విద్యా రత్న ఉగాది జీవిత సాఫల్య పురస్కారం మరియు గురుబ్రహ్మ అవార్డు లను అందుకున్న రాయిపెల్లి యాకయ్య





**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, మార్చ్16 (చట్టం న్యూస్) :** కొందరు తమ కోసమే జీవిస్తుంటారు మరికొందరు తాను జీవిస్తూ ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తూ ఉంటారు విద్య నేర్పుతూ గురువులు అనిపించుకునే వారు ఎందరో కానీ విలువలతో కూడిన విద్యను అందిస్తూ సమాజ సేవలో వారిని భాగస్వాములను చేస్తూ విద్యార్థుల పాలిట కొంగుబంగారమై వారు జీవితంలో స్థిరపడే వరకు వెన్నంటి ఉండి ప్రోత్సహించే గురువులు అరుదు అలాంటి వ్యక్తులలో ఒకరైన రాయిపెల్లి యాకయ్య.. విద్యా సామాజిక రంగంలో విశిష్టమైన సేవలందిస్తూ ఎంతోమంది బడుగుల జీవితాలకు బాటలు వేస్తూ ఒకవైపు విద్యాభివృద్ధికి పాటుపడుతూ మరొకవైపు సామాజిక సేవలో తరిస్తూ మృదు స్వభావిగా నిరహంకారిగా అందరికీ తలలో నాలుగుగా వ్యవహరిస్తూ సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ సమాజంలో తనదైన ముద్ర వేసుకుని రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన విద్యావేత్త రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు, జ్యోతిరావు పూలే ఫెలోషిప్ అవార్డు గ్రహీత, సామాజిక ఉద్యమకారుడు, గాయకులు ,రచయిత, మోటివేట్ స్పీకర్, విద్యా రిసోర్స్ పర్సన్, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయకర్తగా వ్యవహరిస్తూ బౌముక ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన విశిష్టమైన వ్యక్తి రాయిపెల్లి యాకయ్య తొర్రూరు మండలం హరిపిరాల గ్రామానికి చెందిన రాయిపెల్లి ఉప్పలమ్మ ఎల్లగౌడ్ ల ప్రథమ పుత్రుడు ప్రస్తుతం మరిపెడ మండలం జడ్.పి.హెచ్.ఎస్ చిల్లం చర్ల పాఠశాలలో ఎస్. ఎ (మ్యాథమెటిక్స్ ) ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న యాకయ్య పాఠశాల అభివృద్ధికి మరియు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న సేవలను గుర్తించి మదర్ థెరిసా వాలంటరీ ఆర్గనైజేషన్ విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ మరియు గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుబ్రహ్మ మరియు గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యున్నత పురస్కారమైన భారత విద్యారత్న అవార్డుతో విజయవాడలో అలంకార్ ఫంక్షన్ హాల్ జరిగిన ప్రత్యేక అవార్డు ప్రధాన ఉత్సవంలో రాయిపెల్లి యాకయ్యని సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నంది అవార్డు గ్రహీత మురళీకృష్ణ, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ నాగ స్వామి నాయక్ , భూపతి మరియు కృష్ణమూర్తిల చేతుల మీదుగా మెమొంటో, షీల్డ్ మరియు ప్రశంసా పత్రం మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథి నంది అవార్డు గ్రహీత మురళీకృష్ణ, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ నాగ స్వామి నాయక్ భూపతి మరియు మదర్ థెరిసా వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కే. కృష్ణమూర్తిలు మాట్లాడుతూ.. రాయిపెల్లి యాకయ్య గత 25 సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి మరియు పాఠశాల అభివృద్ధికి చేస్తున్న విశిష్టమైన సేవలను గుర్తించి భారత విద్యారత్న పురస్కారం మరియు గురు బ్రహ్మ అవార్డు తో సత్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యాకయ్య భవిష్యత్తులో మరిన్ని విద్యా సామాజిక సేవలను కొనసాగించాలని అభినందిస్తూ చెప్పడం జరిగింది.

గురుబ్రహ్మ,విద్యారత్న అవార్డు గ్రహీత రాయిపెల్లి యాకయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని అదేవిధంగా తనపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. భవిష్యత్తులో పేద పిల్లల విద్యా అభ్యున్నతికి పాఠశాల పురోగతికి పాటుపడతానని అవార్డుతో సత్కరించిన మదర్ థెరిసా వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కే. కృష్ణమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యాకయ్యని వారి మిత్రులు గుర్రం వెంకన్న, కొయ్యడ కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్, ముత్తి లింగం, పూర్ణచందర్, మధుకర్ రెడ్డి, రఘు, శ్రీనివాస్ ,యాక మల్లయ్య, కుమార్, రమేష్, రవి,రాజు , రవీంద్ర కుమార్, వెంకన్న, లింగరాజు, సామ్సన్ సుధాకర్ ,శ్రీకాంత్ ,భాస్కర్, శ్రీనివాస్ మరియు విద్యార్థులు అభినందించారు.

# ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

- **గుర్రాల వెంకటరెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధక్షులు ;**
- **హామీలకు గ్యారెంటీ లకు మోక్షం ఎప్పుడు ;**
- **మాడిశెట్టి సంతోష్ కుమార్**
- **కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు ;**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 17 ,(చట్టం బ్యూరో) :** ముఖ్య అతిధిగా విచ్చేసిన గుర్రాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేసి రెండున్నర సంవత్సరాలు గడిచింది. తెలంగాణలో అధికారం కోసం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు హామీలను అమలు చేయలేదు గ్యారంటీలో పేరుతో కాంగ్రెస్ అధిష్టానాన్ని తెలంగాణకు తీసుకొచ్చి తెలంగాణ ప్రజలకు అన్నదాతలకు రైతు భరోసా పేరుమీద 15000 సంవత్సరానికి ఇస్తానని ఇవ్వలేదు అదేవిధంగా మహిళలకు ప్రతి ఇంటికి 2500 ప్రతినెలా ఇస్తానని ఇవ్వలేదు. రైతు కూలీలకు సంవత్సరానికి 10000 ఇస్తానని ఇవ్వకుండా ప్రజల ఓట్లను దండుకొని అధికారం చేపట్టాక ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి లేని పథకాలని తీసుకొచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేస్తూ పేద బలహీన వర్గాలకు నిధులు ఇవ్వకుండా అధికార దుర్భినియోగానికి పాల్పడుతూ మంత్రులు కమిషన్ల కోసం కొట్టుకుంటూ కమిషన్ల కోసం కక్కుర్తి పడి ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటూ పబ్బం గడుపుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మీరు ఇచ్చిన హామీలను అమలు పరచాలని లేని పక్షంలో గ్రామాలలో ప్రజలను కలుపుకొని ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు..

మాడిశెట్టి సంతోష్ కుమార్ కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ. నిరుద్యోగ భృతి ఇస్తా అని ఇప్పటి వరకు ఏ యొక్క యువకులకు గాని యువతులకు గాని ఇవ్వలేదు అదేవిధంగా యువ వికాసం పేరుమీద ప్రతి విద్యార్థికి భరోసాగా ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఇస్తామన్నారు. ప్రతి పేద కుటుంబ ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలు, తులం బంగారం ఇస్తానని ఇవ్వలేదు. వితంతువులకు వృద్ధులకు 3000, వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తానని ఇవ్వలేదు. చేనేత కార్మికులను వారి కుటుంబాలను ఆదుకుంటానని వారికి భరోసా కల్పిస్తారని చెప్పి ఏమి చేయలేదు. బీసీ డిక్లరేషన్ అమలు చేయలేదు, విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేదు. అంతేకాకుండా అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అమలు చేయలేదు. అంతేకాకుండా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయినా రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి నోచుకోవడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయాలని ఈ సందర్భంగా మా ఈ వినతి పత్రం మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతుంది. అమలు చేయకుంటే ప్రభుత్వంపై అన్ని రకాలుగా ఒత్తిడి తెచ్చి నిరసన కార్యక్రమాలు చేస్తామని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నాము. అన్నారు

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల వెంకటేష్ కార్పొరేటర్ దూడం రమేష్, మేకల రాజు ఉప సర్పంచ్ , కమలాకర్ రెడ్డి,నేరెళ్ల సుజన్, అమరేందర్ రెడ్డి, కొత్తకొండ హరీష్, బలుసుల అనిల్, బూతు అధ్యక్షులు వరి సంతోష్ సాయిల వినయ్ కూకట్ల సంజీవ్,మేకల మనోజ్, కొత్తూరి సంపత్ పప్పు మారుతి విద్యాసాగర్,కొమురయ్య, అభినందన్, వికాస్, సురేందర్, సంపత్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి


### తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



**భూధాన్ పోచంపల్లి ; మార్చ్ 16 (చట్టం ప్రతినిధి) :** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్వో గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి , టౌన్ అధ్యక్షులు డబ్బికారి సాయిష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ హామీలను వెంటనే నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తాం అని చెప్పిన రైతులకు రుణమాఫీ , వృద్ధాప్య పెన్షన్, ఇలాంటి మరెన్నో హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారు అని చెప్పడం జరిగింది . కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ , కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి , జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం శివ , ఒకటో వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ మంజుల లింగస్వామి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి , జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కాడి బసవయ్య చేనేత సెల్ నెంబర్ గంజి బసవలింగం , మండల వైస్ ప్రెసిడెంట్ బోదాస్ మల్లేష్ ,మండల జనరల్ సెక్రెటరీ ముద్దం హరీష్ , తండా రమేష్ , మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు భూపాల్ రెడ్డి,చెరుకు వెంకటేష్ , బైరు వెంకటేష్ గౌడ్, మేకల. చంద్రబాస్, ఉప్పునూతల శ్రీశైలం, సీతా మణికంఠ, అంజి యాదవ్, రామిడి యాదిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, నవీన్,, ఓంకార్ నాయకులు పాల్గొనడం జరిగింది .

# నేటి చలో అసెంబ్లీ ముట్టడికి గీత కార్మికులు తరలిరండి

### కేజి కేఎస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 16,(చట్టం న్యూస్) :** కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వ పిలుపుమేరకు నిర్వహిస్తున్న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి గీత కార్మికులు, సంఘం నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మార్చి 17వ తేదీన రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నాం అని కావున కల్లు గీత కార్మికులు, సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు.

# హోమోసెక్స్ పేరుతో పిలిచి దాడి...

### డబ్బులు, సెల్‌ఫోన్ లాక్కున్న ముగ్గురు అరెస్ట్ ;




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 16 ,(చట్టం బ్యూరో) :** హోమోసెక్స్ కోసం పిలిచి వ్యక్తిపై దాడి చేసి డబ్బులు, సెల్‌ఫోన్ లాక్కున్న ముగ్గురు నిందితులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఒకరు మైనర్ కాగా, మిగతా ఇద్దరు సయ్యద్ అబ్బాస్ ఏ అర్బాస్ (సలేహనగర్ రేకుర్తి, ప్రస్తుతం కిసాన్ నగర్) మరియు మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ (కిసాన్ నగర్, ప్రస్తుతం సిటిజన్ కాలనీ, బొమ్మకల్)గా గుర్తించారు. నిందితుల వద్ద నుంచి బాధితుడి మొబైల్ ఫోన్, రూ.1,500 నగదు, మరో మూడు మొబైల్ ఫోన్లు మరియు నేరానికి ఉపయోగించిన రెండు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచారు.

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ ఎంపికలు



**కొడిమ్యాల, మార్చి 16(చట్టం) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 17న(నేడు)మండలస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్ సోమవారం పీడీల సమావేశంలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం హకీంపేట, హన్మకొండ, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలోని 4వ తరగతిలో ప్రవేశానికి గాను 100 సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. వెబ్సైట్ ద్వారా ఇదివరకే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఉదయం 9 గంటలకు పీడీలు బ్యాటరీ టెస్టులు నిర్వహిస్తారని అన్నారు. అభ్యర్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలతో 30 నిమిషాల ముందు హాజరు కావాలని, మండలస్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో ఈనెల 31న నిర్వహించే జిల్లాస్థాయి ఎంపికలకు పంపడం జరుగుతుందని అన్నారు. వివరాలకు కొడిమ్యాల హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య మొబైల్ నెంబర్ 9441431287 లో సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్లు లక్ష్మీరాంనాయక్, రాజమల్లయ్య, భీరయ్య పాల్గొన్నారు.

# చిక్కని పులి..ఆగని బలి



**కొడిమ్యాల, మార్చి16(చట్టం) :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల పరిధిలో ఎప్పుడూ కనిపించని జీవి(పెద్దపులి) అగుపించడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కొండాపూర్ గ్రామ అటవీ సమీపంలో ఆవును చంపిన సంఘటనతో మొదలు వ్యవసాయదారులు, అటవీ సమీప ప్రాంత గ్రామాల ప్రజలు నాటి నుండి నేటికి భయాందోళనకు గురవుతున్నారు. రైతులు, అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరిస్తూ..పులిని పట్టుకోకపోవడంతో ఆవుల మృతి సంఘటనలు నేటికీ అక్కడక్కడా పునరావృతం అవుతున్నాయి. ఆవుల మృతికి గాను బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తూ అడవిలో జీవులపై దాడులు సర్వసాధారణమని భావిస్తూ అటవీ సంపదను కాపాడటంలో భాగంగా పులిని పట్టుకోలేకపోతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. మరి ఇలానే వదిలేస్తే మరిన్ని పశువులు అవసరమైతే మనుష్యులు పులికి బలి కాక తప్పదు.

# అమర జీవికి పుష్పాంజలి



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 16 చట్టం ప్రతినిధి :** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి పురస్కరించుకుని ఆగిరిపల్లి పెద్దకొటాయి సెంటర్ నందు ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆగిరిపల్లి ఆర్యవైశ్య మండల ప్రముఖులు అంజలి ఘటించారు. పొట్టి శ్రీరాములు త్యాగం మరవలేనిదని మనం ఈరోజు తల ఎత్తుకొని ఆంధ్రుడునని గర్వంగా చెప్పుకుంటున్నామంటే ఆ రోజు పొట్టి శ్రీరాములు త్యాగానికి ఫలితమేనని ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు చలువాది వెంకటరత్నం అన్నారు .ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 1952 అక్టోబర్ 19న చెన్నైలోని మద్రాసు శాసనసభ మాజీ అధ్యక్షుడైన బలుసు సాంబమూర్తి ఇంటి ఆవరణలో నిరాహార దీక్ష పాల్గొన్నారని 28వ రోజు వచ్చేసరికి శ్రీరాములు ఆరోగ్యం క్షీణించిందని అప్పటినుండి ప్రజల నాయకుల మద్దతు శ్రీరాములకు క్రమక్రమంగా పెరిగిందని అది ఆ నోట ఈ నోట తెలుగువారికి చేరి ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారని దీక్ష చేపట్టిన 58 రోజులకు ఎముకల గూడు గా మారిన శరీరం తో తుది శ్వాస విడిచిన పొట్టి శ్రీరాములు మరణ వార్త మద్రాసు రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చిందని దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకై ప్రకటన చేసిందని ఆగిరిపల్లి కమ్యూనిస్టు నాయకులు పాతూరి రవి అన్నారు .ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసమే కాకుండా మద్యపానం నిషేధం అస్పృశ్యత నివారణ మొదలైన కార్యక్రమాలు కూడా చేపట్టారని ఆగిరిపల్లి సిపిఎం నాయకులు సత్తు కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఆర్యవైశ్య మండలాధ్యక్షుడు చలువాది వెంకటరత్నం, ఎండూరు చంద్రశేఖర రావు, జూలూరు మారుతి ,కల్లూరి ముక్తేశ్వరరావు ,ఎండూరు ప్రణీత్ ,శివరాం మొదలగు వారు పాల్గొన్నారు కార్యక్రమానంతరం స్వీట్స్ పంచి పొట్టి శ్రీరాములకు అంజలి ఘటించారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన ప్రదర్శన

**కొడిమ్యాల, మార్చి 16(చట్టం) :** జగిత్యాల జిల్లా సమగ్రశిక్ష ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారంకై నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్)ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే 3 దశల పోరాటంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారి డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్ కు అందజేసి అనంతరం కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, అదే విధంగా గత సంవత్సరపు 29 రోజుల సమ్మె కాలపు గౌరవ వేతనాన్ని చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.





## చట్టం సాహితీ లోకం
95814 19999





### ధనమా దాసోహమా..!

ధనమా
నీకు ప్రపంచం దాసోహమా
హెచ్చుతగ్గులు సృష్టిస్తూ
అవాంతరాలు కల్పిస్తూ
ఆపదలు ప్రేరేపిస్తూ
అన్యాయంను ఆదరిస్తూ
సామాన్యుల బాదిస్తున్నావా
కష్టాలు సృష్టిస్తున్నావా.!
అవినీతి సామ్రాజ్యంలో
ధన పిశాచుల మూర్ఖత్వం లో
అనూహ్య మార్పులలో
పెత్తనం నీడలో
అధిపత్య ముసుగులో
అవస్థలు పడే వారు ఎందరో
అదృశ్య శక్తుల చేతిలో
అజమాయిషీ కాలంలో
చితికిన బ్రతుకులు ఎన్నో
నశించి జీవితాలు ఎన్నెన్నో.
స్వార్ధ చింతన సాగుతోంది
నిత్య ధన బలి కోరుతోంది.
అవకాశాలు మింగేస్తోంది
అవమానాలు అందిస్తోంది.

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు,
భద్రాద్రి కొత్తగూడెం.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఓ పిసినారి..!



ఉన్నదాంట్లో తిను
కానీ... పిసినారిగా బ్రతకొద్దు
ఒక మనిషిగా బ్రతుకు
కానీ... నువ్వు మనస్సు లేని
మనిషిగా మాత్రం బ్రతకొద్దు
రోజూ ఎదుటి వారికి
సహాయం చేయకున్నా పరవాలేదు
కానీ... నువ్వు మాత్రం
పక్కవాళ్ళను మోసం చేయొద్దు.

పేరుకే నువ్వు ధనవంతుడు
నీ గుణం మాత్రం హీనం
పైకి నువ్వు ఆస్థిపరుడవు
నువ్వు చేసే సహాయం శూన్యం
అసలు ఎందుకు అటువంటి బ్రతుకు?
ఏమి సాధించడం కోసం?
అవసరం కోసం సంపాదించు
తోటివారు మనుషులేనని గ్రహించు
నువ్వు సంపాదనలో పడిపోయి
చివరికి నీ జీవితాన్ని మర్చిపోకు.

నువ్వు ఎంత సంపాదించినా
తినేది పట్టెడన్నమే కదా!
మనిషికీ డబ్బు అవసరమే
డబ్బే జీవితం కాకూడదు
తృప్తిగా ఉండడం నేర్చుకో!
సంతృప్తిగా బ్రతకడం తెలుసుకో!!

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

## చట్టం సాహితీ లోకం
95814 19999



### బ్రాహ్మణ కోడూరు బిడ్డలం!!

బ్రాహ్మణ కోడూరు గ్రామానికి
వెలుగు దివ్వేలం

భరతమాత ముద్దు బిడ్డలం
దేశసౌభాగ్యాన్నికోరే వారలం

మానవత్వం ఉన్న
మనుషులం మేము

స్నేహానికి ప్రాణం ఇస్తాం
స్నేహం మా జీవితమంటాం

సమాజానికి దిక్సూలం
భారత దేశ పౌరులం!!

ధర్మాన్ని రక్షించే
యువకులం మేము

తెలుగు నాట ఉద్భవించిన
తెలుగు జాతి ముద్దుబిడ్డలం

నిజాయితీగా మేము జీవిస్తాం
జీవించే హక్కు మాది అంటాం

ప్రశ్నించటం మా తత్వం
ప్రజా సంక్షేమం మా ధ్యేయం

సేవా దృక్పథం మాది
సేవలు అందించటం మా వీధి

దేశ సౌభాగ్యానికి మేమంతా
చేయూత నందిస్తాం

ధర్మరక్షణకు ప్రతిజ్ఞ చేసిన
సాహసాల యువకులం

యువతను మేల్కొల్పే
వెలుగు దివ్వెలం మేము

బ్రాహ్మణ కోడూరు గ్రామంలో జన్మించిన
ఆణిముత్యాలం
సహసాల యువకులం మేము
........................................

రచయిత సౌపాటి ప్రభాకర్
బ్రాహ్మణ కోడూరు గ్రామం
తెలుగు తేజం సాహితీ రత్న
నంది అవార్డుల గ్రహీత
చరవాణి 81 84 97 44 60

సాహసం మా అందరి ఊపిరి
ప్రేమ తత్వం మా ఆలోచన
........................................

## చట్టం సాహితీ లోకం
95814 19999

### శ్రీ ఆంజనేయ గేయం



శ్రీ ఆంజనేయా ప్రసన్నాంజనేయా
అంజనీ తనయా అతులిత బలధామ
కేసరినందనా తేజోవంత హనుమా
ఓ వాయు పుత్రా ఓ వాల గాత్రా

శివుని వరముచేత జన్మించినావయ్యా
పుడుతనే సూర్యున్ని చేరినావందురే
పెరుగుతూ అల్లరిని చేసినావందురే
సుగ్రీవుని చెంతనే నిలిచినావందురే

శ్రీరామ బంటుగా నీవుంటివయ్యా
శ్రీరామ కార్యమును చేసినావయ్యా
జలధినే లంఘించిన వీరుడవు నీవు
లంకిణిని ధృంచిన ధీరుడవు నీవు


రక్కసులను వధించిన బలవంతుడవు నీవు
అక్షయుని చంపిన అతి శూరుడవు నీవు
లంకాపురమునే కాల్చివేసితివీవు
సీతమ్మ జాడలనే శ్రీరాముకెరిగించితివి

వారధిని గట్టించిన ఘటికుడవు నీవు
సంజీవిని దెచ్చి సౌమిత్రిని రక్షించితివి నీవు
విభీషణునికి రాజ్యంబు ఇప్పించినావు
శ్రీరామపట్టాభిషేకముతో సంతోషించినావు

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## చట్టం సాహితీ లోకం
95814 19999

### అంశం:- జ్ఞాపకాల మరకలు



మరువలేను చీకటిలో పాదమును తేలు కుట్టినది,

మరపురాదు కాలువలో జలగ కాలును పట్టినది,

అభియంత కళాశాలలో సీనియర్సు చేసిన ర్యాగింగు,

కరోనా వ్యాధితో అన్న మరణించినప్పుడు క్రైయింగు,


జీవితమున హృదయముపై పడిన జ్ఞాపకాల మరకలు!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

## చట్టం సాహితీ లోకం
95814 19999

### కాలం! ఎవ్వరికీ లొంగనిది! ఆగనిది! మహా కాళేశ్వరుడు!

కాలం ఎవరికోసం ఆగదు! దాని పని అది చేసుకొని పోతుంది! ఈ కాలానికి అధి నాథుడు మహాకాళేశ్వరుడు! అందుకే శివుడు ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అంటారు! దేనికైనా కాలం కర్మం కలిసి రావాలి అనేది పెద్దల మాట! మంచికైనాచెడుకైనావర్తిస్తుంది




ఎవరు చీకటి లో ఎన్ని మహా పాపాలు చేసిన,చెడు పనులు చేసిన, వెలుగు లో పుణ్య కార్యాలు మంచి పనులు చేసిన దానికి తగిన ప్రతి ఫలం,కాలమే తీర్పు చెప్తుంది! అందుకే ఆ కాలం వచ్చేవరకు సహనంతో, ఓర్పుతో, వేచి ఉండాలి! అప్పుడు విజయం మన సొంతమవుతుంది!
కాలం ఎవరిని విడిచిపెట్టదు!

కాలం ఎల్ల ప్పుడూ ఒకే లా ఉండదు! కాలం చేతిలో అంద రూ కీలుబొమ్మలే!అహంకారం తో మాట్లాడిన వాడిని నోట మాట రాకుండా చేస్తుంది! మాట లేకుండా భరించిన వాడికీ గొంతు ఇచ్చి మాట్లాడి స్తుంది! డబ్బుతో నిత్యం తూలనాడుతూ విర్రవీగిన వాడిని దిక్కుమొక్కు లేకుం డా చేస్తుంది! దిక్కులేని వాడి గా ఉన్నసత్యవంతునికి,ధర్మా తమ్మునికితోడుగా నిలబడును
నమ్మించి నయవంచన చేసి, మోసం చేసిన, ద్రోహం చేసిన వారిని తగిన సమయంలో బుద్ధి



చెబుతుంది! నమ్మి బాగా మోసపోయిన వాడి కన్నీళ్లు తుడుస్తుంది!తన వాళ్లను ఒంటరిగా వదిలేసిన వాడిని, చివరకు వారిని ఒంటరిగా మిగిలేలా చేస్తుంది!

ధర్మంగా ధైర్యంగా ఒంటరిగా నడిచేవాడికి సాటిలేని బలం ఇస్తుంది! కాలం అన్నీ చూస్తూ నే ఉంటుందిఏదీమరిచిపోదు!దాని సమయం వచ్చినప్పుడు అదితగినగుణపాఠంచెప్తుంది! మరిచిపోదు!కాలప్రవాహం లో రాజులా బతికినవాడు, రోడ్డున పడతాడు! రోడ్డున పడినవాడు మరలా రాజులా లేస్తాడు! అంతాకాలం సరి చేస్తుంది!

ఆవేశంతో,ఆక్రోశంతొ,కోపంతో తొందరపడిన వాడు మధ్యలో ఆగిపోతాడు! ఓపిక, సహనం తో నిదానంగానిబద్ధతతోనడు చువాడుగమ్యం చేరుకుం టాడు! కాలమే కాల గమన మే అత్యంత బలమైనది! కాలమే న్యాయ నిర్ణేత! అదే సరైన తీర్పు చెప్తుంది! ఆ తీర్పు శక్తివంతమైనది! అన్ని టికీ అతీతమైనది! ఎవరైనా శిరసావహించక తప్పదు!
ఓం శ్రీ కాలదేవాయనమః

డాక్టర్ ప్రాత రాజశేఖర్ ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు, చోడవరం.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### నిజ జీవిత నీతి సత్యాలు..!

అనుభవాల ఆణిముత్యాలు..!

అద్దాల మేడలో ఉండి
రాళ్లు విసరడం అజ్ఞానం...
అవతలివాడి నాశనం కోరడం
ఆత్మహత్యతో సమానం...

పగన్నది...
పరులను సంహరించడానికి కాదు
మనం త్రాగి మరణించే విషపుపాత్ర...

కోపమంటే...
ఎదుటివారిని
శిక్షించడానికి కాదు
మన అరచేతిని మనమే
కాల్చుకునే నిప్పుకణిక...

అసూయనే...
కీటకనాశినిని చల్లుకుంటూ
ఇరుగుపొరుగు నరపురుగులను
చంపాలనుకోవడం మూర్ఖత్వం.

అహంకారమనే...
మందుపాతర
పరులను తొక్కేందుకు కాదు
మన పాదాల కింద మనమే
పేర్చుకునే వినాశనం విధ్వంసం

చూపుడు వేలుతో...
ఇతరుల తప్పులు చూపేముందు
ముడుచుకున్న నీ మూడువేళ్లు
నీ లోపాలను హెచ్చరిస్తాయి
నీ కంట్లో దూలం పెట్టుకుని...
పరుల కంట్లో నలుసుని...
వెతకడం వెర్రితనమే...

చెప్పే నీతులు
చేతల్లో లేనప్పుడు...
నీవు తీసిన గోతులే
నీ సమాధికే పునాదులౌతాయి.

ద్వేషపు మంటల కన్నా
ప్రేమామృతమే మిన్న...
శాంతి సహనాలే మనిషికి
నిజమైన నిండైన ఆభరణాలు...

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి,
అత్తాపూర్, హైదరాబాద్.



## చట్టం సాహితీ లోకం
95814 19999



### అవగాహన

నేను నీకు అర్థం చేయించుటలో విఫలమయ్యాను,
నీవు నన్ను అర్థం చేసుకోవడంలో విఫలమయ్యావు.

అనేక అసహనాల వెనుక
దాగి ఉన్న కారణం ఒక్కటే
ఇద్దరి మధ్య అవగాహన లోపం.

కుదరాలంటే
మొదటి అడుగు ఎవరు వేయాలి?
అని అహం మధ్యలో నిలబడి
నిశ్శబ్దంగా ప్రశ్నిస్తుంది.

"నేనే ఎందుకు చొరవ చూపాలి?"
అని మనసు గోడ కడుతుంది.

అలా మొదలైన చిన్న దూరం
కొద్దికొద్దిగా పెరిగి
ప్రతి కుటుంబంలో మొలకెత్తి,
ప్రతి బంధంలోకి పాకి,
ప్రతి స్నేహంలో విస్తరించి,
ఇరుగు పొరుగువారిలో కమ్ముకుని,

చివరకు
అతి దగ్గరగా ఉండాల్సిన
భార్యభర్తల మధ్య కూడా
నిశ్శబ్దపు గోడగా నిలుస్తుంది.

నిజానికి
బంధాలను విరిచేది దూరం కాదు,
మాటలు తగ్గిన మౌనం కాదు,
మనసును కప్పేసే అహమే.

అహం తగ్గిన చోట
అవగాహన పుడుతుంది,
అవగాహన ఉన్న చోట
అనుబంధం పునర్జన్మిస్తుంది.

అందుకే
గెలవాల్సింది వాదన కాదు,
నిలవాల్సింది బంధం.

ఒక్కరు "నేనే ముందుకు వస్తాను"
అని హృదయాన్ని తెరిస్తే
అక్కడే ప్రారంభమవుతుంది
అవగాహన అనే
అందమైన సంబంధం.
ఇది ప్రతీఒక్కరికీ అవసరం .

రామడుగు వేణుగోపాల్
దోహా , ఖతార్ (మంథని)



### రామచంద్రుడితడు రఘువీరుడు

## చట్టం సాహితీ లోకం
95814 19999

అరివీర భయంకరుడు అయోధ్యా రాయడు
సిరులతల్లి సీతమ్మ ముఖాబ్జ భృంగమితడు

రఘుకుల వర్ధనుడితడు రామచంద్రుడు
రాఘవుడు లోకాభిరామ భద్రుడితడు
రఘునాథుడు తాటక సంహారము జేశాడు
అఘ సుబాహు మారీచుల హతమొనర్చె వీడు

రాతిని నాతినిజేసె కౌసల్యా తనూజుడు
చేతను విలువిఱిచిన శ్రీరాము డితడు

సీతమ్మను పెండ్లాడిన శితికంఠు భక్తుడు
ప్రీతి న్యక్షు కోపమార్చె పోడిమి రేడితడు

మాయామృగ మేసెను మాయావుల గూల్చెను
దయాజలధి జేజేరాయని కొడుకు నడచెను
పయోనిధికి పాలిగట్టి పంక్తిగ్రీవు పడగొట్టెను

అయోనిజను మరలదెచ్చె అందాల సీరాముడు

రచన:: శంకర్ జీ డబ్బికార్
ఊరు:: ఇబ్రాహీంపట్నం,
రంగారెడ్డి
చరవాణి::9160297856

